బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గజ్జెల భేటీ

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గజ్జెల నాగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను కేటీఆర్ గజ్జెల నాగేష్‌ను అడిగి తెలుసుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత కుటుంబ పరిస్థితులపై ఆరా తీశారు. – కంటోన్మెంట్

తప్పిన పెనుప్రమాదం

ప్రమాదస్థలిని పరిశీలిస్తున్న నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: తార్నాక డివిజన్ కిమ్టీ కాలనీలోని ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. క్షణాల మీద వ్యాపించిన మంటలతో కాలనీ వాసులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. విషయం తెలుసుకున్న నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని వెంటనే అగ్నిమాపక సిబ్బందిని పిలిపించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విద్యుదాఘాతం కారణంగా అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. కానీ ఈ ప్రమాదంలో ఆస్తినష్టం సంభవించిందని అధికారులు తెలిపారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ట్రాఫిక్ సిబ్బంది కుటుంబ సభ్యులకు హెల్మెట్‌ల పంపిణీ ● హైదరాబాద్ ట్రాఫిక్-1 డీసీపీ సుబ్బారాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న హైదరాబాద్ ట్రాఫిక్-1 డీసీపీ సుబ్బారాయుడు

చిన్నారికి హెల్మెట్‌ను పెడుతున్న హైదరాబాద్ ట్రాఫిక్-1 డీసీపీ సుబ్బారాయుడు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 29: ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని హైదరాబాద్ ట్రాఫిక్-1 డీసీపీ సుబ్బారాయుడు అన్నారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం నార్త్‌జోన్ ట్రాఫిక్, సిటీ ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పీజీ కళాశాల అడిటోరియంలో రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ట్రాఫిక్ సిబ్బందితో పాటు వారి పిల్లలకు ఉచితంగా హెల్మెట్‌లను ట్రాఫిక్-1 డీసీపీ సుబ్బారాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం రైడర్, పిలియన్ రైడర్ తప్పనిసరి హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనం ముందు కూర్చున్న వ్యక్తి ప్రాణాలు ఎంత ముఖ్యమో వెనుక కూర్చున్న వ్యక్తి ప్రాణాలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడే ఆయుధమన్నారు. సెల్ ఫోన్ పగలకుండ స్క్రీన్ గార్డ్, పౌచ్‌లు వేయిస్తాం కానీ బైక్ నడిపేటప్పుడు మాత్రం తల పగలకుండ హెల్మెట్ ధరించమని, సెల్‌ఫోన్‌కు ఉన్న విలువ కూడా మన తలకు లేదా అని వ్యాఖ్యానించారు.2023 నాటికి సిటీలో దాదాపు 56.9 లక్షల బైక్‌లు ఉన్నాయని, అందులో 18 లక్షల మందికి పైగా హెల్మెట్ ధరించలేదని తెలిపారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరమని, ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ.1,200 వరకు జరిమానా విధించడంతో పాటు మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ అవుతుందన్నారు. అనంతరం హెల్మెట్‌లు ధరించి ట్రాఫిక్ సిబ్బంది ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రంగారావు, నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్లు, టీటీఐ బేగంపేట ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌తో పాటు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ మృదుల తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ అర్జున్‌రావు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ అర్జున్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ప్రొఫెసర్ గణేశ్ పదవీ విరమణ చేయడంతో ఈ నియామకాన్ని చేపట్టారు. హిస్టరీ విభాగానికి చెందిన ఆయన ప్రస్తుతం ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్‌గా వ్యవహరిస్తున్నారు.

1997లో సికింద్రాబాద్ పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. ఆయన ఇప్పటి వరకు జనరల్ వార్డెన్, మెస్ వార్డెన్, అకాడమిక్ ఆడిట్ సెల్ కోఆర్డినేటర్, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్, హిస్టరీ విభాగం హెడ్, సికింద్రాబాద్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

రేవంత్‌రెడ్డి నీచ రాజకీయాలను ప్రజలు గమనించాలి

పడాల సతీశ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీయాలని చంద్రబాబునాయుడు ప్రియ శిష్యుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న నీచ రాజకీయాలను ప్రజలు గమనించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీశ్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి బంగారు గుడ్లు పెట్టే కోడి లాంటిదన్నారు. కానీ రేవంత్ అనే దొంగ సీఎం ఆ కోడిని కోసుకుని తిందామని అనుకుంటున్నాడని మండిపడ్డారు. 2014 తర్వాత అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమంతో దేశంలోనే మొదటి స్థానానికి తీసుకుపోయిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రేవంత్ సీఎం అయిన తరువాత అభివృద్ధిని కొనసాగించకుండా రైతాంగం నోట్లో మట్టి కొడుతున్నాడని దుయ్యబట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అదానీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన పెద్ద బ్రోకర్ అని విమర్శించారు.

పార్టీ కోసం పనిచేసిన వాళ్లకే పదవులివ్వాలి

లేనిపక్షంలో 6 నుంచి ఆమరణ నిరాహార దీక్ష: కాంగ్రెస్ నాయకుడు భీంరావునాయక్

సీఎం రేవంత్‌రెడ్డితో భీంరావునాయక్ (ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో నీతి నియమాలు లేకుండా పోయాయని టీ.పీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్, రాష్ట్ర నిరుద్యోగ, విద్యార్థి జేఏసీ చైర్మన్ భీంరావునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన వాళ్లకే పదవులివ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 6 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. తొమ్మిదేళ్ల నుంచి ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ పార్టీని తిట్టిన బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్‌పీ తదితర పార్టీలు, అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులు, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసిన వాళ్లు కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాన్ని వ్యభిచారంలా మార్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నీతినిజాయితీ, విలువలు, సిగ్గు లేకుండా అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నవారు గత పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు రాకుండా అడ్డుపడుతున్నారని వాపోయారు. కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పనిచేసిన ఇతర పార్టీ నుంచి వచ్చిన విద్యార్థి నాయకులకు పదవులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీలో తగిన న్యాయం జరిగేవరకూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు.

పుట్‌పాత్ ఆక్రమణ దారులపై చర్యలు

మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్

మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్‌కు ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ ఆదేశ పత్రాన్ని అందజేస్తున్న ఎంఐఎం నాయకుడు అశోక్

బేగంపేట్, ఫిబ్రవరి 29: సికింద్రాబాద్‌లో రద్దీ ప్రాంతాల్లో పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న ఆక్రమదారులపై చర్యలు తప్పవని మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపా శంకర్ తెలిపారు. పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే ఆక్రమణల దారులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లష్కర్‌లో పుట్‌పాత్ ఆక్రమణలపై నమస్తే తెలంగాణ పత్రికలో బుధవారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.. అయితే ఈ కథనానికి స్పందించిన రాణిగంజ్‌కి చెందిన ఎంఐఎం నాయకులు అశోక్ ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ దృష్టిని తీసుకువెళ్లారు. దీంతో లష్కర్‌లో పుట్‌పాత్ ఆక్రమణ దారులను తగిన చర్యలు తీసుకోవాలని మహంకాళి ట్రాఫిక్ పోలీసులను ఎమ్మెల్సీ రహమత్ బేగ్ ఆదేశించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్ మాట్లాడుతూ...ఆక్రమణలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చట్టం ముందు అందరూ సమానులే

సంజీవయ్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 29: భారత రాజ్యాంగం ప్రకారం చట్టం ముందు అందరూ సమానమేనని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. మారేడ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం మారేడ్‌పల్లి సంజీవయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విదేశాల్లో వెళ్లి చదువుకోవడానికి అంబేద్కర్ విద్యానిధి పథకం కింద 20 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి ఆర్ఐ సర్వేష్, వార్డెన్ జాలలోద్దిన్, బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాలికల హక్కుల పరిరక్షణకు అన్ని వర్గాలు కృషి చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: బాలికల హక్కుల పరిరక్షణకు అన్ని వర్గాలు కృషి చేయాలని ఇఫ్లూ యాక్టింగ్ వీసీ ప్రొఫెసర్ సురభి భారతి పిలుపునిచ్చారు. బాలికల భద్రత, వారి చదువుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఇఫ్లూలో బేటీ బచావో బేటీ పడావో పథకంపై ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సురభి భారతి మాట్లాడుతూ దేశంలో ఏ ఆడపిల్ల కూడా అభద్రతకు లోనుకాకుండా, అఘాయిత్యాలు లోనుకాకుండా, విద్య, వికాసం పొందేందుకు మరింత సమర్థవంతంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీఎస్ఎస్ఆర్ – ఎస్ఆర్‌సీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, ప్రొఫెసర్ శాంసన్, దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ సుప్రశాంతి దేవి, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ నిహారా కానేటి, సీనియర్ జర్నలిస్టు శ్రీబాల తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి'

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం – టీఎస్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తొంట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పానుగంటి యాదగిరి, వస్కుల రమేశ్, ముఖ్య సలహాదారు బండారు రవివర్ధన్, నాయకులు బొడ్డు కృష్ణయ్య, గూడెం పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ వందేళ్ల పైలాన్‌ను సీఎంతో ప్రారంభించాలి

ఉస్మానియా యూనివర్సిటీ:: ఉస్మానియా యూనివర్సిటీ శతాబ్ది సంవత్సరాల సందర్భంగా నిర్మించిన పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డితో ప్రారంభింపజేయాలని టీ.పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఓయూ అధికారులను కోరారు. ఓయూ పైలాన్ సెల్ఫ్ హబ్‌గా మారనుందని చెప్పారు. విద్యార్థి నాయకులతో కలిసి పైలాన్ నిర్మాణ పనులను దయాకర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం ఓయూకు వస్తే మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఓయూ మెయిన్ లైబ్రరీలో ప్యూరిఫైడ్ నీటితో పాటు ఇతర వసతుల కల్పనకు పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూ ఓయూ అధ్యక్షుడు మేడ శ్రీను, వికాస్ పాల్గొన్నారు.

మెగా డీఎస్సీలో పీఈటీ పోస్టులను పెంచాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి రాజేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: రాష్ట్రప్రభుత్వం అట్టాహాసంగా ప్రకటించిన మెగా డీఎస్సీలో పీఈటీ పోస్టులను తక్కువగా చూపించడాన్ని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి రాజేశ్ తప్పుబట్టారు. తక్షణమే పీఈటీ పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వ్యాయామ నిరుద్యోగ, విద్యార్థుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఈటీ పోస్టులు 1600 ఉండగా కేవలం 182 పోస్టులను మాత్రమే నోటిఫికేషన్‌లో పేర్కొనడం బాధాకరమన్నారు.

- నిరుద్యోగులను పట్టించుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.
- తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్‌ను సవరించి, నూతన నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.
- కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని కోరారు.
- మేనిఫెస్టోలో పేర్కొన్న హామీనే అమలు చేయమంటున్నామని చెప్పారు.
- డీఎస్సీలో పీఈటీ పోస్టులను పెంచకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ, ప్రొఫెసర్ దీప్లా, మల్లికార్జున్, ఎస్ఎస్ఎఫ్ నాయకులు గుండు నాగయ్య, చాలికంటి వినోద్‌కుమార్, మహేందర్, సైదులుగౌడ్, గణేశ్, ఉండ్రాతి లెనిన్, మనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ దేవానంద్ మృతి

(ఫైల్ ఫొటో)

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 29 : బన్సీలాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జెవ్వాది దేవానంద్ (62) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2009-2014 కాలంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి, బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు కార్పొరేటర్‌గా పనిచేశారు. దేవానంద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న గద్దర్ కుమారుడు సూర్యకిరణ్, కుమార్తె వెన్నెల, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, ఎస్సీఆర్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. సాయంత్రం బన్సీలాల్‌పేట్‌లోని హిందూ శ్మశానవాటికలో దేవానంద్ అంత్యక్రియలు నిర్వహించారు.

సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలి

తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ యాదవ్

అశోక్‌యాదవ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడిగా అశోక్ యాదవ్ ఎన్నికయ్యారు. ఆయ న కొన్నేళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా అశోక్‌యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతర సైనికుడిలా పోరాటం చేస్తానన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలు, జిల్లాలు, మండల స్థాయి నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని తక్షణమే ప్రకటిస్తూ, ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో జరుగుతున్న ఆర్థిక దోపిడీని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్సమెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వడ్డె గణేశ్, ఉపాధ్యక్షుడిగా బాలగాని సైదులు, అధికార ప్రతినిధిగా వెంపటి సురేశ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా వెంపటి భగత్‌సింగ్, రాష్ట్ర కార్యదర్శిగా వడ్డేపల్లి సందీప్, కోశాధికారిగా దండేపల్లి నవీన్, కార్యవర్గ సభ్యులుగా బొంతల రాజ్‌కుమార్, ఏర్పుల మహేశ్, ఓయూ ఇన్‌చార్జిగా నూకల మధుయాదవ్, కార్యదర్శిగా కేలోత్ కిరణ్ ఎన్నికయ్యారు.

పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాలు బీజేపీవే

కంటోన్మెంట్, ఫిబ్రవరి 29: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400కు పైగా స్థానాలు గెలుపొంది మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు, బీజేపీ నాయకురాలు కుష్బూ ధీమా వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో గురువారం నిర్వహించిన విజయ సంకల్పయాత్రలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్‌తో కలిసి కుష్బూ పాల్గొంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాటాడుతూ ప్రపంచ దేశాల్లోనే భారత్ అగ్రస్థానంలో నిలబడనుందని చెప్పారు. దేశంలో రామ మందిరం నిర్మాణం లాంటివి ఎన్నో ఉన్నాయన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని లేనిపోని కాంగ్రెస్ పార్టీ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఆలయాలకు పూజలకు వెళ్లడం లేదా ఆయన వెళ్తే ఒకరకంగానూ బీజేపీ నేతలు వెళితే మరో రకంగా మతతత్వమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు పరశురామ్, దీపిక, మల్లికార్జున్, బి.ఎన్ శ్రీనివాస్, సరిత, విజయానంద్, సతీష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

మెట్రోస్టేషన్‌లో రక్తదానం

ప్రాణాలను నిలబెట్టేందుకు దాతలు ముందుకు వస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు.
– అమీర్‌పేట్, ఫిబ్రవరి 29

అమీర్‌పేట్ మెట్రోస్టేషన్‌లో గురువారం ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆస్టర్ ప్రైమ్ రీజనల్ సీఈవో కేటీ దేవానంద్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో 50 మందికి పైగా ప్రయాణికులు దానం చేశారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ రీజనల్ సీఈవో కేటీ దేవానంద్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను నిలబెట్టేందుకు అవసరమవుతున్న రక్తం సకాలంలో అందక ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో

మహిళ మృతి

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 29: అనారోగ్యంతో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ గేట్ నంబర్-3 జనరల్ వెయిటింగ్ హాల్ వద్ద గుర్తు తెలియని మహిళ (సుమారు 55 ఏండ్లు) మృతి చెందినది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పరీక్షా కేంద్రం వద్ద హాల్ టిక్కెట్ నెంబర్లను చెక్ చేసుకుంటున్న విద్యార్థులు

హాల్ టిక్కెట్లను పరిశీలించిన అనంతరం పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్న అధ్యాపకులు

ప్లకార్డులను చేతబూని విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ట్రాఫిక్ పోలీసు సిబ్బంది

ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం

కంటోన్మెంట్‌లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం, రెజిమెంటల్‌బజార్, పికెట్ తదితర ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు ఉదయం 8 గంటలకు చేరుకున్నారు. ఉదయం 8:30 గంటలకు విద్యార్థులను అధ్యాపకులు పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతించారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఆయా కేంద్రాల వద్ద ప్లకార్డులు పట్టుకొని విద్యార్థులకు స్వాగతం పలికారు. – మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 29

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S. No. 74 of 2023

Between:
1. Smt. Gududuri Kamala alias Mangala Kamala, **2.**Sri. Gududuri Sudhakar, **3.**Sri. Gududuri Giridhar, **4.**Sri. Gunapati Inesh, **5.**Sri. Gunapati Neha ... Plaintiffs
AND
1. The Tahsildar, Mandal Revenue office, Marredpally
2. All Concerned ...Defendants

NOTICE is hereby given to the public and all concerned at large that a Suit vide OS No. 74/2023 has been filed before the Hon'ble I Addl Chief Judge, City Civil Court, Secunderabad for declaration of Legal Heirs of Late Sri. Gududuri Veeranna, in relation to properties 1)Plot No.136 admeasuring 433.33 Sq. yds, in Sy. No.74/6, situated at East Marredpally, Secunderabad Cantonment, Secunderabad and 2)Plot No.334 admeasuring 300 Sq. yds, bearing House No. 28-336 with built-up area of 2275 Sq.ft, in Sy. No.232/p, Ramachandrapuram, Sangareddy District, Telangana. Any person(s), or anyone having any claim, right, objection, against the Grant